# మన బలగం

సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

16-12-2024 సోమవారం పేజీలు 4 www.manabalagam.com


# భూమిలేని ప్రతి కుటుంబానికి రూ.12 వేలు ఇస్తాం

## తెలంగాణలో నాలుగు చోట్ల ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణం

- కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్‌లు
- అన్ని జిల్లాలను కలుపుతూ రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, డిసెంబర్ 15:** బోనస్ ఇవ్వడం లేదని బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నారని, పండిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొంటుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం లేకుండానే గతములో కట్టిన ప్రాజెక్టుల తోటే ధాన్యం రికార్డు స్థాయిలో పండుతుందన్నారు. రైతులకు తాము చేసినంతగా ఎవ్వరూ చేయలేదని, మీరు రైతులను ఎంత మోసం చేశారో ప్రజలకు తెలుసు అని ఆయన వ్యాఖ్యానించారు. ఏడాది కాలం లోనే 21 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశాం మీరు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే రైతుల రుణ మాఫీ చేశామని, దేశం లో ఏ రాష్ట్ర ములో ఇలా ఎన్ని కోట్లు రుణ మాఫీ చేసింది లేదన్నారు. రైతు భరోసా 7600 కోట్లు వేశామని, మీ హయంలో మీరు బందు చేసిన పదేళ్లు బీఆర్ఎస్ కట్టనీ 1514 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ తామే కట్టామన్నారు.

మిగతా 3 లో

# పైసల కోసం పార్టీ మారిన వారు నాయకులా..?

- మీరు గెలిపించిన నాయకుడు పార్టీకి ద్రోహం చేసిన వెళ్లిపోయాడు
- జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే సంజయ్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్



..3 లో

# రామమందిర నిర్మాణ కార్మికులకు గౌరవం

- తాజ్‌మహల్ నిర్మించిన వారి చేతులు నరికేశారు
- డబ్ల్యూహెచ్ఈఎఫ్ సదస్సులో సీఎం యోగి వ్యాఖ్యలు

..3 లో



# ప్లాస్టిక్ రహితంగా కుంభమేళా

- పవిత్ర నదుల్లో ఎన్నో ఏళ్లుగా కుంభమేళా జరుగుతోంది
- జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగరాజ్‌లో మహా కుంభమేళా
- 30 కోట్ల మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం
- కుంభమేళాలలో పెద్ద ఎత్తున హిందువులు పుణ్యస్నానాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 15:** ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన వేడుకల్లో మహా కుంభమేళా ఒకటి. ఈసారి కుంభమేళా 2025 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నగరంలో జరగనుంది. ఈ గొప్ప కార్యక్రమం ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వస్తుంది. భారతదేశం నుంచి మాత్రమే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్ర నదుల్లో వందలాది సంవత్సరాలుగా కుంభ మేళా లు జరుగుతున్నాయని, ప్రయాగ రాజ్ లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభ మేళా జరగనుందన్నారు.

మిగతా 3 లో



MANA BALAGAM
మన బలగం
సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ధర్మపురి, డిసెంబర్ 15 (మన బలగం): అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. వారు చేసిన చట్టాల ద్వారానే ప్రభుత్వాలు నడుస్తూ ముందుకు వెళ్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంబేద్కర్ రాసిన చట్టం వల్లనే సాధ్యం అయిందన్నారు. వారు తీసుకువచ్చిన రిజర్వేషన్లతోనే ఈ రోజు ధర్మపురికి ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందన్నారు. కార్యక్రమంలో దళిత సంఘుల నాయకులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్, డిసెంబర్ 15 (మన బలగం): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్–2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని దీక్ష, వశిష్ఠ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆదివారం ఉదయం సెషన్‌లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 8,080 మంది అభ్యర్థులకు గాను, 4,146 మంది హాజరు కాగా, 3,934 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్–2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో రీజినల్ కో–ఆర్డినేటర్ పీజీ రెడ్డి, పర్యవేక్షణ అధికారులు శ్రీనివాస్, గోపాల్, రవికుమార్, తహసిల్దార్లు రాజు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15 (మన బలగం): క్రైస్తవులు రానున్న క్రిస్మస్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఆవరణంలో రెండు రోజులుగా జరిగిన క్రీస్తు జన్మ జాతరలో కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. మంచి మార్గాలను అన్వేషించి భక్తిశ్రద్ధలతో జీవించాలని కోరారు. అనంతరం కృష్ణారావును స్థానిక పాస్టర్ బాబురావు శాలువాతో సత్కరించారు. బెంగళూరు నుంచి వచ్చిన జెన్నీ క్రిస్టఫర్ వాక్యోపదేశాన్ని అందించారు. కార్యక్రమంలో జగిత్యాల పాస్టేట్ చైర్మన్ రెవరెండ్ జీవరత్నం అయ్యగారు, పాస్టర్ ఇమ్మానియేల్, నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడా శ్రీకాంత్ రెడ్డి, ప్రమోద్, దేశెట్టి జీవన్, అమృత రాజ్, కచ్చుకాయల సంజీవ్, డాక్టర్ శ్రీధర్, ఏసురత్నం, కర్ణాకర్, పురుషోత్తం పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కూచిపూడి పోటీల్లో మెట్‌పల్లి చిన్నారులు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 15 (మన బలగం): తెలంగాణ రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్య పోటీలలో జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పటణంలోని చిన్నారులు అంకతి విశ్వంభర, శ్రీ గాయత్రి హర్షాలి, అక్షిత, రిత్విక, వైజ్ఞానిక, నిత్యశ్రీ, శ్రీకృతి, సుధీక్ష ప్రతిభ కనపరిచారు. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ కళా మందిరంలో ఆదివారం ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో శివాని ఆర్ట్స్ అసోసియేషన్ 15వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగు నృత్య పద్య కవిత పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మీనాక్షి నృత్య కళా నిలయం గురువు శ్రీవాణి ఆధ్వర్యంలో



మెట్‌పల్లి ప్రాంత చిన్నారులు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచిన చిన్నారులకు కార్యక్రమ నిర్వాహకులు శ్రీ పరమేశ్వర్ ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



మెట్‌పల్లి, డిసెంబర్ 15 (మన బలగం): మెట్‌పల్లి పట్టణంలోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకల సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి వర్ధంతి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఇక్కడ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు కార్యదర్శి ఎల్మి రవి, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి దేవాలయం అధ్యక్షులు చాడ సురేశ్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్, వాసవి విద్యా కమిటీ అధ్యక్షులు పడిగల శ్రీనివాస్, కార్యదర్శి బండారి శివ, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్ కుమార్, జొన్న శ్రీనివాస్, పామపొట్టి అరుణ్, కట్కం శంకర్ తదితరులు ఉన్నారు.

# దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు

నిర్మల్, డిసెంబర్ 15 (మన బలగం): నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ గండి రామన్న దత్త సాయి బాబా, దత్తాత్రేయ నగర్ కాలనీలోని దత్తాత్రేయ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయుడు, సాయిబాబాను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు తీర్థ ప్రసాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు.

**శ్రీ మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన బంగల్‌పేట్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో నిర్మల్ జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి రావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీహరిరావుతో పాటు నిర్మల్ పుర పాలక సంఘం అధ్యక్షులు గండ్రత్ ఈశ్వర్, సారంగపూర్, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, సోమ భీమ్ రెడ్డి, శ్రీనివాస్, నందెడపు చిన్ను, ఎంబడి రాజేశ్వర్, నిర్మల్, సోన్ మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, మధుకర్ రెడ్డి, శామకూర రాము, గంగారెడ్డి, రవీందర్ రెడ్డి, వంశీ, చిరంజీవి, కొడుకల శ్రీకాంత్, గులే రాజన్న, సంతోష్, కొంతం గణేశ్, ఫ్లెక్స్ శ్రీకాంత్, పెండెం శ్రీనివాస్, గంగోని భూరాజ్, పూదరి అరవింద్, గడ్డింటి ప్రశాంత్, తదితరులు ఉన్నారు.



# భూమిలేని ప్రతి కుటుంబానికి రూ.12 వేలు ఇస్తాం



మొదటి పేజీ తరువాయి

29,888 కోట్లు ఈ రాష్ట్రంలోని రైతులకి అందజేసామని, 50,953 కోట్లు వ్యవ సాయానికి రైతాంగం కోసం నేరుగా చె స్తున్నామని ఆయన తెలిపారు. ఇవన్నీ బీఆ ర్ఎస్ ఎప్పుడు చేయలేదని, పదేళ్లలో పంట నష్టంను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టిం చుకోలేదని ఆయన మండిపడ్డారు. భూమి లేని నిరుపేద కూలీలకు 12000 రూపా యలు ఇస్తామని హామీ ఇచ్చామని, డిసెంబర్ 28న పార్టీ ఆవిర్భవించిన రోజున ప్రతి కుటుంబానికి ఇవ్వనున్నామన్నారు. అంతేకాకుండా.. 'ఇందులో మేము ఎక్కడ వెనకడుగు వేయడం లేదు.. సంక్రాంతి నాడు రైతు భరోసా అందిస్తాం.. రైతుల పక్షాన కాంగ్రెస్ వుంటుంది.. గాలి మాటలు మిలాగా మేము ఎప్పుడు చేయం.. తప్పుడు కథనాలు సోషల్ మీడియాలో చేస్తూ పబ్బం గడుపునేందుకు బీఆ ర్ఎస్ చేస్తుంది. 22,500 కోట్ల బడ్జెట్‌తో ఇళ్లు మంజూరు చేస్తున్నాం.. గాలికి బతి కున్న పార్టీ బీఆర్ఎస్.. వున్నది లేనట్లుగా బీఆర్ఎస్ చెబుతోంది. తప్పుడు కథనాలు హాస్టల్‌పై ప్రచారం బీఆర్ఎస్ చేస్తుంది. పదేళ్ల కాలం నుంచి బీఆర్ఎస్ హాస్టళ్లపై ఎప్పుడు శ్రద్ధ పెట్టలేదు. ఔటర్ రింగ్ రోడ్‌ను కూడా బీఆర్ఎస్ అమ్మేసుకుంది. అన్ని జిల్లాలను కలుపుతూ ఒక్క రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగనుంది. మధ్యలో హౌసింగ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాము. శాశ్వత పద్ధతిలో నిర్మాణం జరుగుతుంది. ఫ్యూచర్ సిటీని నిర్మాణం చెబుతోంది. తెలంగాణ 4 చోట్ల ఎయిర్పోర్ట్‌ల నిర్మాణం జరుగబోతోంది. కొత్త గూడెం, రామగుండం ఆదిలాబాద్, వరం గల్‌లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరుగనుంది.' అని భట్టి విక్రమార్క అన్నారు.

# పైసల కోసం పార్టీ మారిన వారు నాయకులా..?

హైదరాబాద్, డిసెంబర్ 15 : జగిత్యాల జిల్లా ఎమ్మెల్యే సంజయ్‌పై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పైసల కోసం సంజయ్ పార్టీ మారాడు పైసలా కోసం పార్టీ మారినవాడు నాయకులు కారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. దరూర్ వద్దకు చేరుకున్న కవితను బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. దరూర్ బైపాస్ వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో పెట్టిన విగ్రహం తెలంగాణ తల్లి కాదని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో స్ఫూర్తి ఇచ్చిన తెలంగాణ తల్లినే జగిత్యాలలో నిలుపుకుంటామన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారిన అంటున్న ఎమ్మెల్యే జగిత్యాలలో సంవత్సర కాలంలో ఏం అభివృద్ధి చేసారో ప్రజలకు చెప్పాలి? అని ప్రశ్నించారు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ ఒంటరి గెలుపు కాదు.. ఇది కేసీఆర్ గెలుపు అని కవిత అన్నారు. నాయకులు, ఎమ్మె ల్యేలు పార్టీ



మారిన ఇబ్బంది ఉండదని అన్నారు. జగిత్యాలలో రాహుల్ గాంధీ వచ్చిన కేసీఆర్ బొమ్మను చూసి సంజయ్ ని గెలిపించారని అన్నారు. జగిత్యాలలో గులాబి జెండా ఎగురావేస్తామన్నారు. జగిత్యాల అంటే బీఆర్ఎస్ అడ్డ అన్నారు. మీరు గెలిపించిన నాయకుడు పార్టీకి ద్రోహం చేసిన వెళ్లిపోయాడన్నారు. కేసీఆర్ బొమ్మ పెట్టుకొని గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ అసెంబ్లీకి వెళ్ళి ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతాడో చూద్దామన్నారు. జిగిత్యాలకు ఒక్క రూపాయి రాలేదు, జగిత్యాలలో ఏం అభివృద్ధి జరగలేదన్నారు. పైసల కోసం సంజయ్ పార్టీ మారాడు.. పైసలా కోసం పార్టీ మారినవాడు నాయకులు కారని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మిమ్మల్ని చూస్తే అర్థం అవుతుంది.. మీలో ఒకరు ఎమ్మెల్యే అవుతారు, మనకు ఎమ్మెల్యేలు అవసరం లేదన్నారు. కేసీఆర్ సైనికులుగా మీరు ఉన్నారు.. మన ప్రభుత్వం వస్తుందని అన్నారు. తెలంగాణ తల్లిని, బతుకమ్మను దూరం చేసారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

# ప్లాస్టిక్ రహితంగా కుంభమేళా

మొదటి పేజీ తరువాయి

30 కోట్లకు పైగా భక్తులు పాల్గొనే అవ కాశం ఉందని, వేలాది సాధు సంతులు ఈ కుంభ మేళాలో పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున హిందువులు ఈ కుంభ మేళాలో పుణ్య స్నానాలు చేయ నున్నారని, పవిత్ర మైన రోజులు గా హిం దువులు భావిస్తారన్నారు. 13,14,29 జన వరి,3,12,26 ఫిబ్రవరి తేదీలు మంచి రోజులు అని, ప్లాస్టిక్ రహితంగా కుంభ మేళాలో ఏర్పాట్లు చేస్తామన్నారు. తెలం గాణ నుండి వేలాది భక్తులు పాల్గొననున్నారని, కుంభ మేళా లో పాల్గొనాలని మాకు కూడా ఆహ్వానం అందిందన్నారు. నేను హాజరవుతను... పుణ్య స్నానం ఆచరిస్తానని ఆయన పేర్కొన్నారు.

# రామమందిర నిర్మాణ కార్మికులకు గౌరవం

ముంబై, డిసెంబర్15: రామ మందిర నిర్మాణంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులను ప్రధాని నరేంద్ర మోడీ గౌర వించారని.. కానీ తాజ్ మహల్ కోసం పనిచేసిన కార్మికుల చేతులు నరికేశారని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆది త్యనాథ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ హయాంలో కార్మిక శక్తికి ఉన్న గౌరవాన్ని అభినందిస్తూ సీఎం ఈ విష యాన్ని వెల్లడించారు. ముంబైలో జరిగిన వరల్డ్ హిందూ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూహెచ్ఈఎఫ్) వార్షిక సదస్సులో యూపీ ముఖ్యమంత్రి ప్రసంగించారు. 'జనవరి 22న ప్రధాని నరేంద్ర మోడీ రా మమందిరాన్ని నిర్మించిన కార్మికులను సన్మానించడం మీరు చూశారు. ప్రధాన మంత్రి వారిపై పూల వర్షం కురిపించారు. మరోవైపు తాజ్‌మహల్‌ను నిర్మించిన కార్మికుల చేతులు నరికే పరిస్థితిని కూడా గమనించాలి. వస్త్ర పరిశ్రమలో పనిచేస్తు న్న చాలా మంది కార్మికుల చేతులు కూ డా తెగిపోయాయి. దీని వల్ల ఒక సంప్రదా యం, వారసత్వం ధ్వంసమైపోయింది. గతంలో లాగా కాకుండా ప్రస్తుతం భారతదేశం శ్రామిక శక్తిని గౌరవిస్తోంది. శ్రా మికులకు అన్ని రకాల భద్రతలను కల్పి స్తోంది.' అని సీఎం యోగి వ్యాఖ్యానిం చా రు. 'ఐడెంటిటీ క్రైసిస్' నుంచి భారత్‌ను ప్రధాని మోడీ బయటకు తీసుకొచ్చారని సీఎం కొనియాడారు. సంభాల్‌లో గుడి– మాసీద్ వివాదంపై సీఎం స్పందించారు. నేడు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న, పెంచు తున్న వారు తమ వారసత్వం అని చెప్పు కుంటారన్నారు. సనాతన ధర్మం భారత్ లో ఆచరిస్తున్నప్పుడు ఇంకా ఆ మతం (ఇస్లాం) పుట్టలేదన్నారు. ఇదిలా ఉండ గా 'విశ్వ హిందూ ఎకనామిక్ ఫోరమ్' డి సెంబర్ 13న ముంబైలోని బీకేసీలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారం భమైంది. 15 వరకు కొనసాగుతుంది.

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కల్వకుంట్ల కవిత

సారంగాపూర్, డిసెంబర్ 15 (మన బలగం): జగిత్యాల జిల్లాలోని కస్తూర్బా పాఠశాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంచిన డైట్ చార్జీలను కస్తూర్బా పాఠశాలలకు వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. కస్తూర్బా పాఠశాలలకు పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్రవ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలున్నాయని, విద్యార్థులు అందరికీ పౌష్టికాహారం అందించాలని కోరారు. సర్వ శిక్ష అభియాన్ కింద పాఠశాలల్లో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేస్తామని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసారు. ఉపాధ్యాయులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు. కేసీఆర్ మొదలు పెట్టిన గురుకుల పాఠశాలల లక్ష్యాన్ని దెబ్బతీయకూడదన్నారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ప్రభుత్వం రాజీ పడకూడదన్నారు.